RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 264 పేజీలు - 08 బుధవారం 19 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



# వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

- సామాన్యుడిగా వచ్చి..అసామాన్యుడిగా ఎదిగారు
- కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి

**తొలి అక్షరం/విశాఖపట్నం,ఆగస్టు 18:** కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖ పట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ

మిగతా2లో...

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

- సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ గొప్ప యోధుడు
- హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ
- 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం
- బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు
- ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం
- విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్

రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు.

మిగతా2లో...

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

- ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం
- 24 గంటల్లోనే 34 రిజస్ట్రేషన్లు పూర్తి తప్పను సరిదిద్దుకుంటున్నాం
- మీడియాతో మంత్రి పొంగులేని వివరణ







## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

- తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి
- అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు
- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు
- నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం
- సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం
- అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం

పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం

2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం

హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్ట్రాన్ని తీర్చిది ద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవ డానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే

మిగతా2లో...



## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం

22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య

తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని

మిగతా2లో...

# 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలి
- పనిచేయని టోల్ ఫ్రీ నెంబర్ : ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** భూములు, ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్న రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి వాజపేయినగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో హరీశ్‌రావు మాట్లాడారు. మల్కాజిగిరిలో 60 ఏండ్ల నివాసిత ఇండ్లను కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురిచేయడం సమంజసం కాదన్నారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని చెప్పారు. నిషేధిత జాబితాను వెంటనే తొలగించకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో 7,500 జీవోల ద్వారా మినహాయింపు పొందిన భూములు, మేడ్చల్‌లో

మిగతా2లో...

# వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడానికి కూటమి ఏర్పాటైందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై ప్రధాన మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. తమ కలలను సాకారం చేసే పార్టీని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టులు ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి డబల్ ఇంజిన్ సర్కార్ పని చేస్తుందని అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్షం కాంగ్రెస్ పార్టీ అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దీనిని తిప్పి కొట్టాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహిత్యంగా ప్రధాని మోదీపై వ్యాఖ్యలు చేస్తున్నారని గుర్తు చేశారు. వాటిని ఖండించాలని పార్టీ శ్రేణులకు బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో నిరాశ కనపడుతోందని వ్యాఖ్యానించారు. విపక్షం వాడే భాష.. దేశాన్ని అస్థిర పరిచేలా ఉందన్నారు. దేశం ముందుకెళ్తుంటే సహించలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు.ప్రస్తుత రాజకీయాల్లో విపక్షాలు, పార్ట్ టైం నాయకుల్లా తయారయ్యారని వ్యంగ్యంగా అన్నారు. యువతను ప్రభుత్వం మీద రాళ్ళ విసిరేందుకు వాడితే.. మనం దేశ నిర్మాణానికి వాడుతున్నామని చెప్పారు. దేశంలోని యువతతో మమైకం కావాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు సూచించారు. బీజేపీ జాతీయ వాదంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. అన్ని వర్గాల వద్దకు వెళ్లి పార్టీని ముందుకు తీసుకెళ్లి.. బలోపేతం చేయ్యాలని పార్టీ శ్రేణులను ఆయన దిశానిర్దేశర చేశారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాప్రదేశ్ దిశగా పనిచేయాలని శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీలో ఈ ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై పుస్తకాన్ని జాతీయ బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ కమిటీలో పదవులు పొందిన దగ్గుబాటి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా నితిన్ నబిన్ సన్మానించారు.

# ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు .పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 24 గంటల్లోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు.మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే ప్రక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడం తో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు.22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు.


చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

విప్లవాత్మక ప్రక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఎఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఎఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇ÷ఎ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

# వందేమాతరమంటే కాంగ్రెస్‌కు భయం: బండి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ఖర్గే తీరుపై ప్రతి భారతీయుడు ఆశ్చర్యానికి లోనవుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. వందేమాతరం ఆలపించడాన్ని చూసి ఒకప్పుడు బ్రిటీష్ వాళ్లు భయపడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ వాళ్లకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తేడా కనిపించడం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

# 22ఏ నిషేధిత జాబితాను వెంటనే ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

6 వేలకుపైగా భూములతో పాటు హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు.ఎలాంటి దరఖాస్తులూ తీసుకోకుండా, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి చేసిన తప్పులపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే ఇద్దరూ కలిసి కుట్రపూరితంగా భూదందాకు పాల్పడ్డారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయన్నారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ భవన్‌లోని జనతా గ్యారేజీ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు అక్కడికి రావాలని సూచించారు.ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత జాబితా నుంచి ఆస్తులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రభుత్వం రాత్రికి రాత్రే జీవోలు జారీ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బద్దం పరుశు రాంరెడ్డి, వీరేష్‌యాదవ్, వెంకన్న, నందికంటి శ్రీధర్, ఖలీల్, కార్పొరేటర్ విజయశాంతి, రాము, సునీత యాదవ్, శిరీషారెడ్డి, జగదీష్‌గౌడ్, రామచందర్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్ధకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

(మొదటి పేజీ తరువాయి)

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 18:** ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ÷ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు.

# మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి..

**శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు-18:** మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, బడుగుబలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. జానయ్య, నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జెల్లి వెంకన్న, నూతి సత్యనారాయణ గౌడ్, వూడుగు శ్రీనివాస్ గౌడ్, బొలిగాని శ్రీనివాస్ గౌడ్, బిచ్చాల తిరుమలరావుగౌడ్, మారగాని సుదర్శన్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, మూడు ముంతల గంగరాజు గౌడ్, కొమిలి శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాసరావు, మార్కం లింగయ్య గౌడ్, దాసరి శ్రీరాములు గౌడ్, అల్లిక అంజయ్య, పగడాల నాగరాజు, గుడిద శ్రీనివాస్, వట్టికూటి, ప్రసాద్ గౌడ్, వట్టికూటి ఉమాదేవి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్, మొక్క శేఖర్ గౌడ్, బిసి కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 376వ, జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న సెంటర్లో 376 వ, జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ మరియు నెక్కొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి చెన్నకేశవులు గౌడ్, కక్కెర్ల నాగయ్య గౌడ్, పలుసం పూర్ణచందర్ గౌడ్, కారింగుల సురేష్ గౌడ్, గీరగాని శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్ నెక్కొండ గౌడ్ సంఘం నాయకులు నాగయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్,ఐలయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ గౌడ్, సుధాకర్ గౌడ్, సాంబయ్య గౌడ్, వెంకట్ గౌడ్, ధర్మయ్య గౌడ్, కొమురయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, సారయ్య గౌడ్, సుధీర్ గౌడ్, అనిల్ గౌడ్, రంజిత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డ్‌లో కోతుల బెడదను తీర్చిన వార్డు నెంబర్

**- ఐదో వార్డు సభ్యులు యాట శ్రావణి -వినీత్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయితీ 5 వ, వార్డ్ సభ్యులు యాట శ్రావణి- వినీత్ తమ వార్డులో కోతుల బెదడ ఎక్కువగా ఉన్నందున గ్రామపంచాయితీ సిబంధితో ఎలుగు బంటీ వేషం వేపియ్యడం జరిగింది. ఎలుగు బంటి వేషం చూడగానే కోతులు భయంతో పరుగులు తిశాయి. గ్రామపంచాయితీ సిబ్బంది వెంకన్న, సాయిలు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలి**

**సింగరేణి మండలం రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు - 18:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కారేపల్లి రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు, విద్యా ఫలితాలు, వారికి అందుతున్న భోజనం, వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ బోధనా తీరును పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులు ఏయే సబ్జెక్టుల్లో ఆసక్తి చూపుతున్నారు, విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. **విద్యాధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం** అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యాలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌళిక వసతులు, సిబ్బంది, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఖమ్మం చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు

**- చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే అభిమాన నాయకులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక సర్పంచ్ బక్కి కవిత –అశోక్ లు కేక్ కట్ చేసి పెద్దలు మాధవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,ఉపసర్పంచ్ బుద్ధ సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోక అనిల్ వార్డు సభ్యులు కొమ్మల చిన్నారి బక్కి శేఖర్ బోనగిరి శివ, మార్కెట్ డైరెక్టర్ మామిళ్ళ మల్లారెడ్డి నాయకులు తంశెట్టి సాంబయ్య ముత్తు లింగం కర్ర రాంరెడ్డి భక్కీ కుమార్ స్వామి ఉశీల నరసయ్య దాసరి రజిని సురేందర్ కంకణాల మహేందర్ కంకణాల అజయ్ కన్య వెంకన్న మంచాల యోగి మామిళ్ళ ప్రభాకర్, గ్రామ మహిళా మణులు గ్రామ పెద్దలు రైతులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమమే.. ఝాన్సీ రెడ్డి లక్ష్యం...





**- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 18:** పేద ప్రజల సంక్షేమమే..ఝాన్సీ రాజేందర్ రెడ్డి లక్ష్యమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, వేట వ్యవస్థాపకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి,పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విశ్రాంతి భవనంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష ఆధ్వర్యంలో ముస్లిం అనాధ ఆశ్రమంలో నిరుపేద పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, ఆశ్రమంలోని పిల్లలందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఝాన్సీ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు వారి కుటుంబానికి ఎమ్మెల్యే పదవిని అప్పగించారని గుర్తు చేశారు. ఝాన్సీ రెడ్డి దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో తొర్రూరు మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఝాన్సీ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో ఉండి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్ చాపల బాపురెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి,అచ్చిరెడ్డి, సధాకర్,గుండాల నర్సయ్య, పేరటి యాకుబ్ రెడ్డి, రామ్ రెడ్డి,జాటోత్ రవి నాయక్,బిక్షం గౌడ్,ఇంద్రసేనారెడ్డి,వెంకట్ రెడ్డి, మహబూబ్ రెడ్డి,బంగారు రమేష్, శ్రీను నాయక్,మై పాషా,రమేష్ గౌడ్, నరేష్ రెడ్డి, దొంగరి శంకర్, సోమిరెడ్డి, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, అనిల్, జలీల్,దేవేందర్ రాజు, రామచంద్రయ్య, ప్రభాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి,చిదిరాల రవి, మహేష్ యాదవ్, బుచ్చి రాములు, రమేష్ నాయక్, కుమార్, చిన్న కోటయ్య, భరత్, సురేష్, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యములో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మందిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డ్ సభ్యులు భూక్యా రవికుమార్, యాట శ్రావణి వినీత్, మహ్మద్ అమిర్, ముద్రబోయిన శ్రీకాంత్, దేవనబోయిన విజేందర్, చల్లా విష్ణు వర్ధన్, రామరపు శిరీష–రాము,మోటం మౌనిక,కృష్ణంరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెంకటాపురంలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- వెంకటాపురం సర్పంచ్ జాటోత్ కవిత -అఖిల్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వెంకటాపురంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ కవిత –అఖిల్, అధ్యక్షులు వంగాల బాబు, మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# అజ్మీర మంగ్య తండా గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివలాల్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అజ్మీరా మంగ్య గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివ లాల్ కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బానోతు రమేష్ గుగులోతు రమేష్ భూక్యా వీరన్న, మాజీ వార్డ్ మెంబర్ మాలోతు శ్రీనివాస్. భూక్యా మోహన్. వీరన్న దేవేందర్ మాన్సింగ్ మరియు యువ నాయకులు వెంకన్న, నవీన్ సిద్దు సతీష్ అఖిల్ మరియు గ్రామ మహిళలు భారీ ఎత్తున ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.

# చిన్నకోర్వోల్ గ్రామంలో ఘనంగా సూర పాపయ్య బోనాల పండుగ

**- బోనాల వేడుకలో పాల్గొన్న తొలి అక్షరం రిపోర్ట్ కొయ్యడ సుధాకర్ గౌడ్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్వుల్ గ్రామంలో ఘనంగా సూరపాపయ్య బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. శ్రావణమాసంలో గ్రామీణ ప్రాంతంలో జరిగే బోనాల పండుగ, తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి అద్దం పట్టే విధంగా గ్రామీణ ప్రాంతంలో బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుంది. చిన్న కొర్వుల్ గ్రామంలో సూర పాపయ్య బోనాలు ప్రత్యేకంగా నిర్వహించడం ఆనవాయితీ. ఆనాటి నుండి వస్తున్న ఆచార సంప్రదాయాలను నేటితరం యువత సాంప్రదాయాన్ని అందిపుచ్చుకునే విధంగా శ్రావణమాసంలో బోనాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గంగపురి చంద్రమౌళి గౌడ్, చిరబోయిన యాదగిరి, తొగరు యాకయ్య, తొగరు సంపత్, అన్న పోయిన రాజు, గ్రామ శివసత్తులు, గ్రామ మహిళలు బోనాల పండుగలో పాల్గొనడం జరిగింది.



# నెల్లికుదురులో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా హెచ్. సుమన్ మాదిగ.. ఉపాధ్యక్షులుగా హెచ్. యాకయ్య, ఎం. నాగయ్య**

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక.. నాయకుల అభినందనలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 18:** నెల్లికుదురు మండల కేంద్రంలోని హెచ్. రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తుళ్ల వెంకన్న, దండంపల్లి సైదులు, హెచ్. మహేందర్ పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా హెచ్. సుమన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా హెచ్. యాకయ్య, ఎం. నాగయ్య ఎన్నికయ్యారు. కోశాధికారిగా హెచ్. కృష్ణమూర్తి మాదిగ, అధికార ప్రతినిధిగా హెచ్. చేతన్ కుమార్, సెక్రటరీగా హెచ్. యాకయ్య, కార్యదర్శిగా మచ్చ వెంకన్న, సలహాదారులుగా హెచ్. పెద్ద శీను, హెచ్. అశ్విన్ కుమార్ ఎన్నికయ్యారు.

# వీరన్నకు ఘన నివాళి.. పాడె మోసిన సర్పంచ్

**బొమ్మనబోయిన వీరన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన గ్రామస్తులు**

**పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్న సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 18:** నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే. బొమ్మనబోయిన వీరన్న మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరన్న అంత్యక్రియల్లో గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ పాడె మోసి, చివరి వరకు కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. అనంతరం పార్టీ అధ్యక్షులు బోల్లు మురళీ, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని వీరన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. వీరన్న గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

# ఇనుగుర్తి గురుకుల బాలికల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్**

**తరగతి గదులు, వంటశాల, డైనింగ్‌హాల్, వసతి గదుల పరిశీలన**

**నాణ్యమైన పౌష్టికాహారం.. పరిశుభ్రత, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి**





**తొలి అక్షరం/ఇనుగుర్తి ఆగస్టు 18:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్‌హాల్, వంటశాల, విద్యార్థుల వసతి గదులతో పాటు తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్.. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలు, అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. వంటశాల, డైనింగ్‌హాల్, తాగునీటి ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులనే వినియోగించాలని స్పష్టం చేశారు. తాగునీటి శుద్ధి ప్లాంట్, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం** తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూనే విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి నిత్యం అందుతున్న ఆహారం, పాఠశాలలోని సౌకర్యాలు, హాస్టల్ వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని, అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు

**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి, నర్సంపేట అభివృద్ధి ప్రదాతగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ప్రజానాయకుడు దొంతి మాధవ రెడ్డి అని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ , జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బిక్షపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భాను ప్రకాష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శివ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కమిటీ సభ్యులు, ప్రస్తుత ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల సందడి, అభినందనల మధ్య ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి: ELV భాస్కర్

**● చెరుకు శివ కుమార్ గౌడ్ మునుగోడు నియోజకవర్గం గౌడ్ సంఘమ్ నాయకులు**




**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగస్టు 18:** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడిపల్లి సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జూలం భాస్కర్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివకుమార్ గౌడ్, దేవేందర్ గౌడ్, అలె చిరంజీవి, బుడ్డా సురేష్, ఉపసర్పంచ్ వెంకటేష్, మార్గం శివ, ప్రవీణ్ గౌడ్ తదితరులతో పాటు గౌడ కుల పెద్దలు, నియోజకవర్గ గౌడ కులస్తులు, చౌటుప్పల్ గౌడ కుల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, బహుజన నేతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బక్క శ్రీనాథ్‌కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు

**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగస్టు 18:** చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, చిన్నకొండూరు గ్రామ మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ పుట్టినరోజు సందర్భంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు బక్క శ్రీనాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే గ్రామ సర్పంచ్‌గా, అనంతరం చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన బక్క శ్రీనాథ్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ద నాగారం కాంగ్రెస్ అధ్యక్షుడిగా సప్పిడి వెంకటరెడ్డి

**పార్టీ బలోపేతమే లక్ష్యం.. నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా: సప్పిడి వెంకటరెడ్డి**





తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 18: డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, సమన్వయ కమిటీ చైర్మన్ దాస్రు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు జినకల రమేష్ ఆధ్వర్యంలో పెద్ద నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. సమన్వయ కమిటీ సభ్యుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సప్పిడి వెంకటరెడ్డిని పెద్ద నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షుడు సప్పిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్, మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, సమన్వయ కమిటీ చైర్మన్ దాస్రు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు జినకల రమేష్‌తో పాటు సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.అధ్యక్షుడిగా తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే అధ్యక్షుడిగా పనిచేస్తానని సప్పిడి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ గ్రామంలో పార్టీకి మరింత బలమైన పునాది వేస్తానని స్పష్టం చేశారు.సప్పిడి వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుడు లేకున్నా... మేమున్నామంటూ
# అండగా నిలిచిన స్నేహితులు

- పంతాగి గ్రామంలో మానవత్వం చాటుకున్న జడ్పీహెచ్ఎస్ ఎస్సెస్సీ 1997-98 బ్యాచ్ క్లాస్‌మేట్స్




తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 18: చౌటుప్పల్ మండలం పంతగి గ్రామానికి చెందిన బరక యాదయ్య గారు కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు. ఆయనకు ఒక కుమార్తె ఉండగా, ఆమె వివాహం రేపు (19-08-2026) జరగనున్న నేపథ్యంలో, యాదయ్య గారి తోటి స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. జడ్పీ హెచ్ ఎస్ పంతాగి పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదివిన క్లాస్‌మేట్స్ అందరూ ఒక్కటై, తమతోటి స్నేహితుడు యాదయ్య తమ మధ్య లేకపోయినా, ఆయన కుటుంబానికి తామున్నామనే భరోసా కల్పించారు.వివాహానికి అవసరమైన సుమారు రూ.80,000 విలువైన ఫర్నిచర్‌ను సమకూర్చడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి, తమ స్నేహబంధం, మానవత్వం, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.“స్నేహితుడు మన మధ్య లేకపోయినా... అతని కుటుంబానికి మేమున్నామనే భరోసా ఇవ్వడం మా బాధ్యత” అనే భావంతో చేసిన ఈ సహాయం పలువురి ప్రశంసలు అందుకుంది.స్నేహానికి అర్థం కేవలం కలిసి ఉండటమే కాదని, ఆపదలో ఉన్నప్పుడు తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన స్నేహమని 1997-98 ఎస్సెస్సీ బ్యాచ్ క్లాస్‌మేట్స్ మరోసారి నిరూపించారు.

# గ్రామం నుంచి రాష్ట్ర స్థాయికి భీమిడి ప్రదీప్‌కు కీలక బాధ్యత

**తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవ ఎన్నిక**

**భీమిడి ప్రతీప్ జి ఎస్ లింగోటం గ్రామ సర్పంచ్**



తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 18: చౌటుప్పల్ మండలం ఎస్వీమఠం గ్రామ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తన జీవితంలో మరుపురాని ఘట్టమని ఎస్ లింగోటం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జి అన్నారు. తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఓట్లు వేసి, ఆశీర్వదించి, గ్రామ పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిలబెట్టిన గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. చిన్నప్పటి నుంచి తనను అభిమానంతో ఆదరించిన ప్రతి ఒక్కరి ప్రేమ, ప్రోత్సాహం తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు.“నా తండ్రిగారి నుంచి నేను నేర్చుకున్నది ఒక్కటే... ప్రజా సేవయే మాధవ సేవ. నా నడకలో, మాటలో, ఆలోచనలో ఆయన ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది. ఈరోజు నేను పొందిన గౌరవం ఆయన పెంచిన విలువలకు దక్కిన ఫలితం. నాన్నా... ఇది మీ విజయం” అని భావోద్వేగంగా పేర్కొన్నారు.వైస్ ప్రెసిడెంట్ పదవి తనకు కేవలం హోదా కాదని, తెలంగాణలోని సర్పంచుల గొంతుకగా నిలిచి గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన మహత్తర బాధ్యత అని భీమిడి ప్రదీప్ తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ బాధ్యతలో తనకు మార్గదర్శనం చేసిన చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకులందరికీ ఆదర్శ నేత, ఆపదలో అండగా నిలిచే ప్రజా బంధువు, తమ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సలహాలు, సూచనలు, సహకారం తనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని పేర్కొన్నారు.“నా చివరి శ్వాస ఉన్నంత వరకు మా గ్రామం కోసం, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం కోసం పనిచేస్తాను. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. నాకు అప్పగించిన ఈ అవకాశాన్ని వృథా చేయను” అని భీమిడి ప్రదీప్ హామీ ఇచ్చారు.చివరగా తనను నమ్మి రాష్ట్ర స్థాయి బాధ్యతకు ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## షాద్‌నగర్‌లో ట్రాఫిక్ అవగాహన.. నిబంధనలు పాటించాలి: ఏసీపీ చంద్రశేఖర్

- సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ ప్రాణాంతకం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- మానవ నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు.. డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి





తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 18: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ శాఖ ఏసీపీ చంద్రశేఖర్ సూచించారు. షాద్‌నగర్‌లోని బుగ్గారెడ్డి గార్డెన్స్‌లో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లు, వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అతివేగం, సిగ్నల్ ఉల్లంఘనలు, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ వినియోగం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో పూర్తి దృష్టి రోడ్డుపైనే ఉంచాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.సీఐ బి. శంకరయ్య మాట్లాడుతూ డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని కోరారు. నూతన ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలని, తరచూ నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌పై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, ఏఎస్ఐ ఆర్. రవీందర్, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు

# కొడకండ్ల పరిధిలో విజృంభించిన వేడుకలు



**జనహృదయనేత ఝాన్సీరెడ్డి గారి జన్మదినం ఘనంగా నిర్వహణ**

**కొడకండ్లలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో పూజలు, కేక్ కటింగ్, అన్నదానం.**



తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 18:పాలకుర్తి అభివృద్ధి ప్రదాత, జనహృదయనేత, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ నేతృత్వంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఝాన్సీరెడ్డి పేరున ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, ఆమెకు భగవంతుని దివ్యాశీస్సులు కలగాలని ప్రార్థించారు. అనంతరం స్థానిక బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా కేక్ కట్ చేసి, విచ్చేసిన ప్రజలకు, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ మహిళా సాధికారత, అభ్యున్నతి లక్ష్యంగా ‘WETA India‘ సంస్థను స్థాపించి వేలాదిమందికి అండగా నిలుస్తున్న పాలకుర్తి నియోజకవర్గ ఆశాజ్యోతి, ప్రజాజ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి గారికి కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అని, అలాగే అమెరికాలో ఎంతో సౌకర్యవంతమైన జీవితం ఉన్నప్పటికీ, సొంత గడ్డపై ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాల కుర్తికి వచ్చి ప్రజల మధ్య నిరంతరం శ్రమిస్తున్న ఏకైక నాయకురాలు జాన్సమ్మ గారని ఆయన కొనియాడారు. పేదలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆమెకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజాసేవలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసీ సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, ఆత్మ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు జాన్సమ్మ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు: రంగాపురంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 18:తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యశస్విని ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండలం, రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించాయి. గ్రామ పార్టీ అధ్యక్షులు సోమారపు ఐలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోకి దూసుకుపోవాలని, వారు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జక్కుల సంజీవ, ముత్యాల అశోక్, సత్యలక్ష్మి, సోమారపు మంజులలతో పాటు మాజీ సర్పంచ్ గొడుగు అంతాలు, గ్రామ ప్రధాన కార్యదర్శి నలమాస సమ్మయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు శీలం సతీష్, కార్మిక సంఘం అధ్యక్షులు గాజుల సూరి, కత్తి ఉప్పలయ్య, గంట యాదగిరి, నలమాస సతీష్, దూదిమెట్ల రమేష్, పంగ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వల్లూరి యాకన్న, కొలిపాక సత్తయ్య రాజు, శీలం వెంకటమ్మ, దూదిమెట్ల సంధ్య, కంచనపెల్లి మంజులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# చెర్లపాలెంలో ఘనంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఉచిత వైద్య శిబిరం ప్రారంభం: 200 మందికి పరీక్షలు, మందుల పంపిణీ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 18:** కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆమె సొంత గ్రామమైన చెర్లపాలెంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చెర్లపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో తొర్రూర్ పట్టణానికి చెందిన మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 200 మందికి ఉచితంగా బిపి, సుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఝాన్సీ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ నర్కుటి రాము మాట్లాడుతూ... తమ ఆసుపత్రికి చెందిన సొంత అంబులెన్స్‌ను చెర్లపాలెం గ్రామానికి అత్యవసర సేవల కోసం అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీ ఛైర్మన్ తూనం శ్రావణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులంతా కలిసి కేక్ కట్ చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గుడుంబా తయారీదారులకు చక్కెర అమ్మితే కఠిన చర్యలు

**తొర్రూరులో కిరాణా వర్తకుల సంఘంతో తొర్రూర్ సీఐ గణేష్, ఎస్సై మహేందర్ రెడ్డి సమావేశం**


**నాటుసారా నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని పిలుపు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 18:** నాటుసారా (గుడుంబా) తయారీదారులు, విక్రయదారులకు సహకరించే కిరాణా వర్తకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తొర్రూరు సీఐ గణేష్, ఎస్సై మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక కిరాణా వర్తకుల సంఘం ప్రతినిధులు, సభ్యులతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడారు. ప్రాంతంలో గుడుంబా తయారీకి ప్రధానంగా వాడే బెల్లం సరఫరాను పోలీసులు అడ్డుకోవడంతో, తయారీదారులు ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా 'చక్కెర' వైపు దృష్టి సారించే అవకాశం ఉందన్నారు. నాటుసారా తయారీదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ చక్కెరగానీ, ఇతర ముడి పదార్థాలుగానీ అధిక మొత్తంలో విక్రయించకూడదు. నిషేధిత గుడుంబా తయారీకి సరుకులు సరఫరా చేస్తున్నట్లు గుర్తిస్తే, సదరు షాపు యజమానులపై కేసులు నమోదు చేసి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సమాజానికి చేటు తెచ్చే గుడుంబా నిర్మూలన కోసం కిరాణా వ్యాపారులు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తకుల సంఘం ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 18:** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు తొర్రూరు గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజని రాజశేఖర్, గొపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడి మొగలులను ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన దీశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు తూర్పాటి రవి, పేర్ల జంపన్న, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షుడు దికొండ శ్రీనివాస్ గౌడ్, కెఎస్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు శామకూరి ఐలయ్య గౌడ్, అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్ పిజిఎ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్, గౌడ సంఘ నాయకులు మోడెం వెంకన్న గౌడ్, దేశగాని కుమార్ గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్, తాళ్లపల్లి బిక్షంగౌడ్, శీలం లింగన్న గౌడ్, పెరుమాండ్ల రవి, గౌడ్, తాండాల ఎల్లా గౌడ్, రావుల రాములు, చల్లపల్లి హేమాద్రి గౌడ్, బొమ్మగాని ఓం ప్రకాష్, మోడెం సోమ నరసయ్య, మద్దెల యాకన్న, బోలగాని మహేష్, క్రాంతి, బొమ్మగాని మనోజ్, బొమ్మెర రాజేష్, బుచ్చి రాములు, బొలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం గర్వకారణం

**గౌడ సమాజ చిరకాల కోరిక నెరవేరింది**

**కాంగ్రెస్ నేతలు చిర్ర సతీష్‌గౌడ్, గుండగని వెంకన్నగౌడ్**

**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 18:** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గౌడ సమాజానికి గర్వకారణమని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్‌గౌడ్, గుండగని వెంకన్నగౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గౌడ సమాజం చిరకాలంగా కోరుకుంటున్న పాపన్నగౌడ్ విగ్రహం రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటు ద్వారా తెలంగాణ చరిత్రలో పాపన్నగౌడ్‌కు, గౌడ సమాజానికి ప్రభుత్వం తగిన గౌరవం కల్పించిందని పేర్కొన్నారు. గౌడ సమాజ అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. గౌడులకు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికుల పెండింగ్ పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, ప్రమాదాల్లో మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. గౌడ విద్యార్థుల కోసం హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రత్యేక హాస్టల్ సౌకర్యం కల్పించాలని, గౌడ కులవృత్తికి ప్రోత్సాహం అందించాలని కోరారు. గౌడ సమాజ సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందనే ఆశాభావాన్ని చిర్ర సతీష్‌గౌడ్, గుండగని వెంకన్నగౌడ్ వ్యక్తం చేశారు.




# రామవరంలో ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు.





**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 18:** రామవరం గ్రామ పంచాయతీ ఆవరణలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారి జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సంతోషంగా కేక్ కట్ చేసి, ఝాన్సీ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఝాన్సీ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న నిబద్ధత కలిగిన ప్రజా నాయకురాలని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె ప్రజాసేవా ప్రస్థానం మరింత దిగ్విజయంగా కొనసాగాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు కర్దూరి శివారెడ్డి, మచ్చ భూపాల్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శివగాని హైమ, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ఝాన్సీ రెడ్డి గారి అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సుకు గవర్నర్‌కు ఆహ్వానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 18:** హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు. మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్ల ని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

# విద్యార్థులకు దాతల చేయూత



**రూ.లక్షతో యూనిఫామ్, టై, బెల్ట్, ఐడీ కార్డుల పంపిణీ**

**ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు రూ.22 వేల విలువైన పుస్తకాలు**



**తొలిఅక్షరం /నర్సింహులపేట, ఆగస్టు 18:** నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు దాతలు చేయూతనందించారు. పాఠశాలలో చదువుతున్న 101 మంది విద్యార్థులకు దాతలు ఎర్ర పూర్ణచందర్, దుబ్బ అనిల్‌కుమార్, నాగిరెడ్డి సునీల్‌రెడ్డి, మంచాల శ్రీశైలం, హెచ్.రాజేష్, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో దాదాపు రూ.లక్ష వ్యయంతో నూతన యూనిఫామ్‌లు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులను అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో ప్రీ-ప్రైమరీ చదువుతున్న 38 మంది విద్యార్థులకు దాదాపు రూ.22 వేల వ్యయంతో పుస్తకాలను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందించిన దాతలకు పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు దాతల సహకారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మ శ్రీనివాస్, మురళీధర్, నట్టే శేఖర్, తిరుపతయ్య, వెంకన్న, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ రోడ్డు బాగు చేయండి.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చలాన్లు విధించండి

**● పోలీసు, మున్సిపల్ అధికారులకు ప్రజల విజ్ఞప్తి**

**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 18:** చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డుపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు అధ్వాన్న పరిస్థితుల కారణంగా వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గుంతలు, దెబ్బతిన్న రహదారి కారణంగా ప్రమాదాల ముప్పు పొంచి ఉందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా కొంతమంది వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారీతిన వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, రోడ్డు పక్కన అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొన్నారు. వలిగొండ





రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు సురక్షితమైన రహదారిని అందించాలని, అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుని చలాన్లు విధించాలని పోలీసు అధికారులను ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "రోడ్డు బాగు చేయండి.. నిబంధనలు పాటించని వారిపై చలాన్లు విధించండి.. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించండి" అని స్థానికులు కోరుతున్నారు.

# ట్యాంక్‌బండ్‌పై పాపన్న ఘనత.. గుట్టయ్య గౌడ్ ప్రశంస

**● చారిత్రక ఘట్టానికి హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నేత పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్**

**● పాపన్న విగ్రహ ఏర్పాటు సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమన్న గుట్టయ్య**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 18:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నేరాల గ్రామానికి చెందిన గుట్టయ్య గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత, మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు. గుట్టయ్య గౌడ్ మాట్లాడుతూ.. నవాబు రాజుల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణలోని గోల్కొండ ప్రాంతాన్ని కాపాడేందుకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. మహనీయుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న గౌరవం, చిత్తశుద్ధికి ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు మరో నిదర్శనంగా నిలిచిందని గుట్టయ్య గౌడ్ కొనియాడారు.

# గౌడల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**రాజకీయాలకు అతీతంగా ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**

**కార్యక్రమానికి హాజరైన గౌడ నేతలు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, రంగయ్య గౌడ్, కట్ట వెంకటేష్ గౌడ్ తదితరులు..**

**షాద్‌నగర్ గౌడ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నివాళులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు18:** షాద్‌నగర్ పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందెమోహన్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొత్తూరు జాండగూడెం సుదర్శన్ గౌడ్, చేగూర్ రాఘవేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, విశ్వం అప్ప



తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన ధైర్యసాహసాలతో గోల్కొండ ఖిలాను పాలించే స్థాయికి చేరుకున్న పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని అన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ తన పరాక్రమంతో పోరాటం చేసిన పాపన్న గౌడ్ ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గౌడ సంఘం ప్రతినిధులు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్, అభిలాష్ గౌడ్, భానుచందర్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు రంగయ్య గౌడ్, కట్ట వెంకటేష్ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గౌడ నాయకులు, యువత పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ గౌడ సమాజంతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. **పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు అందించాలి : మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్** మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ సమాజానికే కాకుండా అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చరిత్ర, సేవలు, పరాక్రమాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయడంతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ప్రగతి నగర్‌లో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో**

**విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు**

**పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 18:** ప్రగతి నగర్‌లో తెలంగాణ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ధైర్యం, సాహసం, ఆత్మగౌరవం, ప్రజల కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ వీరత్వానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్‌నగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అంజయ్య యాదవ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన చూపిన ధైర్యం, సమాజం కోసం చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల




వెంకటేష్ గౌడ్, కె. చంద్రశేఖర్ గౌడ్, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్,

వాణి పాండురంగారెడ్డి, గౌస్ జానీ, జయలక్ష్మి కిషోర్, గోపాల్, ఎస్పీ శివ, పట్టణ అధ్యక్షులు నటరాజన్, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వెంకటేష్ గౌడ్, రవి గౌడ్, వడ్డె బాలయ్య, నాయకులు కంది యాదయ్య గౌడ్, రజినీకాంత్ గౌడ్, నక్కల విజయ్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, లింగం గౌడ్, కుమార్ గౌడ్, నరసింహా గౌడ్, శ్రీశైలం గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శివకుమార్ గౌడ్, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, యాదగిరి గౌడ్, అనిమి రఘు గౌడ్, ప్రభాకర్, మహమూద్, బాలరాజు, జనార్దన్ గౌడ్, యాదయ్య తదితరులు, గౌడ సంఘం నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు కాంగ్రెస్ కొత్త సారథికి ఘన సన్మానం

**- కేసముద్రం కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆత్మీయ అభినందనలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 18:** నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఏదెల్ల యాదవ రెడ్డిని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన యాదవ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



# చెడు వ్యసనాలకు చెక్.. చిన్ననాగారం యువతకు ఎస్సై నరేష్ పిలుపు

**గంజాయి, డ్రగ్స్, పేకాటకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్**

**బెల్ట్‌షాపులు రాత్రి 9 గంటలకే మూసివేయాలి.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**సత్ప్రవర్తనతో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి: ఎస్సై నరేష్**



తొలి అక్షరం/ఇనుగుర్తి ఆగస్టు 18: ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగారం గ్రామంలో మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల నివారణపై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై పి. నరేష్ ఆధ్వర్యంలో, సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువత, గ్రామస్తులకు మద్యపానం, గంజాయి, డ్రగ్స్, ధూమపానం, పేకాట వంటి వ్యసనాల వల్ల కలిగే తీవ్ర నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై పి. నరేష్ మాట్లాడుతూ.. యువత జీవితాన్ని నాశనం చేసే వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, మద్యం, పేకాట వంటి చెడు అలవాట్లు మొదట సరదాగా ప్రారంభమైనా, చివరకు వ్యక్తి జీవితంతో పాటు కుటుంబాన్ని, సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని, యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి చదువు, ఉపాధి, క్రీడలు వంటి మంచి మార్గాల వైపు అడుగులు వేయాలని సూచించారు. గ్రామంలో బెల్ట్‌షాపులు రాత్రి 9 గంటలకు తప్పనిసరిగా మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గుడుంబాను తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలతో పాటు బైండోవర్ చేస్తామని స్పష్టం చేశారు. ఉపాధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిజమైన ఉపాధి మార్గాలను ఎంచుకుని గౌరవంగా జీవించాలని హితవు పలికారు. గంజాయి, డ్రగ్స్, పేకాట వంటి వ్యసనాలకు పాల్పడుతున్న కొందరి సమాచారం ఇప్పటికే పోలీసుల వద్ద ఉందని ఎస్సై నరేష్ తెలిపారు. ఇకనైనా ప్రవర్తన మార్చుకుని మంచి మార్గంలోకి రావాలని, లేకపోతే చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపించడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపైనా కఠిన చర్యలు తప్పవన్నారు. చిన్ననాగారం గ్రామానికి గతంలో మంచి పేరు ఉండేదని గుర్తుచేసిన ఎస్సై.. కొద్దిమంది చేస్తున్న చెడు పనుల వల్ల మొత్తం గ్రామానికి చెడ్డపేరు రావడం బాధాకరమన్నారు. గ్రామ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, యువత మంచి ప్రవర్తనతో ఆదర్శంగా నిలవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులతో పాటు చిన్ననాగారం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్సై నరేష్ ఆకాంక్షించారు. చదువుపై ఆసక్తి లేని యువత సైతం వ్యసనాలకు బానిస కాకుండా తమకు నచ్చిన ఉపాధి రంగాన్ని ఎంచుకుని జీవితంలో స్థిరపడాలని సూచించారు. యువత సరైన మార్గంలో నడిస్తేనే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, వార్డు సభ్యులు, వీఐపీఓ సునీల్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

**పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, గ్రామస్తులు**

**సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం: గౌడ నాయకులు**



తొలి అక్షరం/ఇనుగుర్తి ఆగస్టు 18: ఇనుగుర్తి మండలం: చిన్ననాగారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మొఘల్ నవాబుల దౌర్జన్య పాలన, అధిక పన్నులు, అణచివేతలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుంచే పాపన్న గౌడ్ పోరాటం సాగించారని తెలిపారు. స్థానిక ప్రజలను ఏకం చేసి సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గోల్కొండ కోటపై దండెత్తి తన ఆధిపత్యాన్ని స్థాపించిన ధీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా పాలన అందించారని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెడపాక సుజాత యాకయ్య, ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు బైరు వెంకన్న, వినయ్ గౌడ్, అలివేలు వెంకన్న, గౌడ నాయకులు బైరు అశోక్ గౌడ్, శ్రీరాములు గౌడ్, బైరు శ్రీనివాస్ గౌడ్, మద్దెల కరుణాకర్, గుర్రం వెంకన్న, కొయ్యడి యాకాంతం, యాదగిరి, బైరు నాగన్న, వేణు, వినయ్, వడపల్లి సందీప్, మోని గౌడ్, యాకయ్య, బైరు వెంకన్న, యాదగిరి, కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రకు ఢిల్లీ పర్యటనకు మంత్రి బండి సంజయ్ సానుకూల స్పందన

తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్టు18: కొత్తపల్లి ZPHS పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలో భాగంగా ఢిల్లీకి తీసుకెళ్లేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్, కొత్తపల్లి కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్ కలిసి కోరారు. విద్యార్థులకు దేశ రాజధాని ఢిల్లీ చారిత్రక, శాస్త్రీయ మరియు విజ్ఞాన ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల అభ్యున్నతి, విజ్ఞాన వికాసానికి ఇటువంటి పర్యటనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వారి విజ్ఞప్తిపై మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి, విద్యార్థుల ఢిల్లీ విజ్ఞాన విహార యాత్రకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, స్వర్గం నర్సయ్య, చిట్కూరి శ్రీనివాస్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు సన్మానించిన ఒగ్గు బిర్లా కళాకారులు..

తొలి అక్షరం/రామడుగు, 18 ఆగస్టు: రామడుగు ఒగ్గు బిర్లా కళాకారుల సంఘం రామడుగు గ్రామ సర్పంచ్ ఎండి మోయిజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విరు సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఒగ్గు బిర్లా కళాకారుల సంఘం అధ్యక్షులు ఒగ్గరి రాజు రామడుగు మండలం ఒగ్గు బిర్లా కళాకారుల సంఘం అధ్యక్షులు సాయిళ్ళ రాగుల మల్లయ్య ఉపాధ్యక్షులు బండారి కుమార్ కోశాధికారి ఒగ్గరి తిరుపతి గౌరవ అధ్యక్షులు బీర్ల మల్లయ్య సభ్యులు సాయిళ్ళ రాజు బండి బీరయ్య ఒగ్గరి హరీష్ ఒగ్గరి ఎల్లయ్య బైరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు తుది జాబితా వచ్చేవరకు ‘బీఎల్‌ఏ-2’లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి...

**- ఎస్ఐఆర్ ఫేజ్ -2 పై కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఆంతోనీ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం దిశా నిర్దేశం...**




తొలి అక్షరం/మానకొండూర్ ఆగస్టు 18: తెలంగాణలో ఓటరు తుది జాబితా వెలువడే వరకు బూత్ లెవెల్ ఏజెంట్-2 లు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ఓటర్లకు అవగాహన కల్పించాలని బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఆంతోనీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఎస్ ఐ ఆర్ ఫేజ్ 2 ప్రక్రియపై మంగళవారం కరీంనగర్, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ శ్రేణులతో వేర్వేరుగా ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా డ్రాఫ్ట్ లిస్టులో ఆబ్సెంట్ , షిఫ్టెడ్ , డూప్లికేట్ ఓట్లు అత్యధికంగా ఉన్నట్లు తేలిందని, డ్రాఫ్ట్ లిస్ట్ విడుదల కావడంతో తమ ఓటు ఉందో లేదోననే ఆందోళన కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గ ఓటర్లలో నెలకొన్న. దృశ్య పార్టీ శ్రేణులు వారికి అండగా ఉండి పూర్తి భరోసా కల్పించాలని కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరుతో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా సరిచూసుకోవచ్చని నేతలు సూచించారు. ఒకవేళ అర్హత ఉండి కూడా ముసాయిదా జాబితాలో పేరు లేకపోతే వెంటనే సంబంధిత బీఎల్ఓ లేదా ఎన్నికల అధికారులను సంప్రదించేలా ఓటర్లకు సహాయం చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల అధికారుల నుండి నోటీసులు అందుకున్నటువంటి ఓటర్లు నిర్దేశిత గడువు సెప్టెంబర్ 16 లోగా సరైన ఆధారాలతో స్పందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు బీఎల్ఏ-2లు తగిన సహకారం అందించాలని నేతలు సూచించారు. ఫారం-6: కొత్త ఓటరు నమోదు కోసం, ఫారం-7: ఓటుపై అభ్యంతరాలు లేదా తొలగింపుల ప్రక్రియ కోసం. ఫారం-8: ఓటరు వివరాలలో మార్పులు లేదా సవరణల కోసం వినియోగించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ జిల్లా ఇంచార్జీ ఎ ా రి బ ా బ ు మాట్లాడుతూ. రాష్ట్రంలో అక్టోబర్ 19వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానున్న నేపథ్యంలో, అప్పటి వరకు రెండు నియోజకవర్గాల్లోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ ప్రతినిధులు అలర్ట్‌గా ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బాధ్యతగా పనిచేయాలని వారు స్పష్టం చేశారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, ఎస్ ఐ ఆర్ జిల్లా ఇంచార్జి హరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాసాల రమేష్, గుజ్జ శ్రీనివాసరావు, నాంపల్లి శ్రీనివాస్ , మానకొండూరు ఎస్ఐఆర్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, బి ఎల్ ఏ 1, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి , మండల, జోన్ అధ్యక్షులు, ఇంచార్జి లు, బి ఎల్ ఏ లు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు ఘన సన్మానం..




తొలి అక్షరం/రామడుగు, ఆగస్టు 18: రామడుగు మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజ మల్లయ్యను రామడుగు మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాజ మల్లయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ మల్లయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రామడుగు మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జవాజి శేఖర్, జెట్టిపల్లి వీరయ్య, కర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు పరిరక్షణ సమితి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా బొమ్మరవేణి మల్లేశం..

తొలి అక్షరం/గంగాధర, ఆగస్టు 18: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని రామడుగు మండలానికి చెందిన బొమ్మరవేణి మల్లేశం ముదిరాజ్ను జాతీయ రైతు పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు సంఘం నాయకులు అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలనే ఉద్దేశంతో మల్లేశంకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉమ్మడి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ రైతు పరిరక్షణ సమితి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సంఘాన్ని బలోపేతం చేస్తూ మత్స్యకారులందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ నియామకాన్ని ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు బి.రెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రావు ప్రకటించారు. మల్లేశం నియామకం పట్ల మత్స్యకారులు, ముదిరాజ్ సంఘం నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ములుగు జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్‌ని సన్మానం

**- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్**

తొలి అక్షరం/ములుగు జిల్లా ఆగష్టు18: ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. గారిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గార్ల చేతుల మీదుగా ములుగు జిల్లా ఉమ్మడి సమీకృత కార్యాలయాల భవనం ప్రారంభోత్సవం, అలాగే రాష్ట్ర పంచాయతీరాజ్ రోడ్ల పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ శ్రీ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. గారికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు గారు కలెక్టర్‌ను సన్మానించారు. అదేవిధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ సి.హెచ్. మహేందర్ గారిని కూడా జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో TGOs జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కొమరయ్య, ఉపాధ్యక్షులు శ్రీమతి కే. శిరీష, శ్రీ విజయ భాస్కర్, శ్రీ ఏ. రాజ్ కుమార్, శ్రీ బి. యశ్వంత్, జాయింట్ సెక్రెటరీలు శ్రీ రఫీక్, శ్రీమతి శైలజ, శ్రీ డి. రాజు, శ్రీ రహీముద్దీన్, అలాగే ప్రేమలత, శ్రీ ధర్మానాయక్, శ్రీ కృపాకర్, శ్రీ సంజీవ రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.